## క్లుప్తంగా

### మహిళాశిశు సంక్షేమ శాఖ కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

కొత్తగూడెంఅర్బన్: జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం శనివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా జీ.ధనలక్ష్మి, కార్యదర్శిగా పి.రమాదేవి, జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ నూతన సహాయ కార్యదర్శి జి.పద్మ, ఉపాధ్యక్షులు శారద, అనురాధ, రఘుపతి, సహాయ కార్యదర్శిగా అన్నపూర్ణ, భద్రమ్మ కోశాధికారిగా మాధవి, వర్కింగ్ కమిటీ మెంబర్లుగా ఆదిలక్ష్మి, సుజాత, మణి, సావిత్రి, రాజేశ్వరి, నిర్మల ఎన్నికయ్యారు.

### తాగునీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలి

సింగరేణి(కొత్తగూడెం): రామవరం కార్మిక వాడల్లో తాగునీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలని సీపీఐ మాజీ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు శనివారం కొత్తగూడెం ఏరియా రామవరం సివిల్ సూపర్‌వైజర్ షరీఫ్‌కు వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ... ఫిల్టర్ బెడ్‌లో ఒక మోటార్ నీళ్లు 3 ఇంక్‌లైన్ బంగ్లోస్‌లోని ఆఫీసర్ల కాలనీకి పంపిణీ చేస్తుండగా, మరో మోటార్ రిపేర్‌లో ఉంది. ఒక్క మోటార్‌తో వారం రోజులగా నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాని కోరారు. స్పందించిన సూపర్‌వైజర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జనార్దన్, బయాన ఈశ్వరయ్య, కుమార్, దివాకర్, శ్రీను, గంగరావు, శంకర్, ముద్దం మార్తమ్మ, బెల్లం బేబీ, ఏకాంత, బత్తుల పద్మ, కావు అంజమ్మ, విజయ్, రమాదేవి పాల్గొన్నారు.

### సన్నబియ్యం పంపిణీలో కేంద్ర సహకారమే ఎక్కువ

కొత్తగూడెంఅర్బన్: రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వానిదే ఎక్కువ పాత్ర ఉందని అందుకు ప్రధానమంత్రి మోదీ ఫొటోను ప్రజా పంపిణీ బ్యానర్‌లో పెట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని రేషన్ షాపును సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. పేద ప్రజలకు ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలో మాత్రమే ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావుల రాము, కవిత, రమాదేవి, కళ తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

టేకులపల్లి: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సులానగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి కందుల దినేష్ అన్నారు. ఈ మేరకు శనివారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకులంలో వైద్యశిబిరం నిర్వహించారు. పిల్లలకు చికిత్స అందించి, వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. పిల్లలు ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి దేవా, రమేష్ బాబు, రాంబాబు, ప్రసన్న, రేష్మ పాల్గొన్నారు.

### చలో జోడేఘాట్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లెందు: ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర మహాసభలు ఈ నెల 12, 13, 14 తేదీల్లో కుమురంభీం ఆసీఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడే ఘాట్‌లో జరుగుతుందని, ఈ మహాసభల విజయవంతానికి ప్రతీ ఆదివాసీ తరలి వెళ్లాలని తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ ఈసం నర్సింహారావు కోరారు. ఈ మేరకు శనివారం ఇల్లెందులో కరపత్రాలను ఆవిష్కరించారు. ఆగబోయిన రవి, రామనాథం, నర్సయ్య, గోపాల్, సంపత్, నర్సింహారావు, కృష్ణ, సంతు, వీరస్వామి, అనిల్, ఎట్టి వెంకటేశ్వర్లు, కల్తీ సారయ్య, బాలకృష్ణ, చంద్రయ్య, నవీన్, రామారావు కోటయ్య పాల్గొన్నారు.

### మిస్సింగ్ కేసు నమోదు

ఇల్లెందు: పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో పని చేసే పవన్ లోథ్ అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం పవన్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సీతారాముల కల్యాణం చూతము రారండి..



ఇల్లెందు: ఇందిరానగర్‌లో రామాలయం

శ్రీరామ నవమిని పురస్కరించుకుని రామాలయాలు, ఇతర ఆలయాలు ముస్తాబయ్యాయి. ఆదివారం శ్రీసీతారాముల కల్యాణ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణాలతోపాటు పలు గ్రామాలలోని కూడళ్లలో చలువ పందిళ్లు, టెంట్లు, షామియానాలు వేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కల్యాణం వీక్షించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు ఆలయాల్లో వేడుకల ప్రారంభ సూచికగా శనివారం పసుపు దంచడం, ఉత్సవ విగ్రహాలకు మంగళస్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంటౌన్: బర్మాక్యాంప్ ఆలయంలో పసుపు కొడుతున్న భక్తులు



టేకులపల్లి: శ్రీకోదండ రామాలయంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు





జూలూరుపాడు: పడమటనర్సాపురం శ్రీసీతారామాలయం, ఇల్లెందు: ఇల్లెందులపాడు చెరువు కట్ట వద్ద



ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్ రామాలయం



పసుపు దంచుతున్న మహిళలు



పాల్వంచ: శాస్త్రి రోడ్డులో ఎదుర్కోలు ఉత్సవం

## వివాదాస్పదంగా సివిల్ టెండర్లు

కొత్తగూడెంఅర్బన్: మున్సిపాలిటీలో సివిల్ టెండర్లు శనివారం సెలవురోజు ఓపెన్ చేయడం వివాదాస్పదంగా మారింది. ఆరు నెలలుగా పాల్వంచకు చెందిన ఓ కాంట్రాక్టర్‌కు టెండర్లన్నీ నిబంధనలకు విరుద్ధంగా అప్పగిస్తున్నారని, అధికారుల తీరు సరైందని కాదని కొత్తగూడెంలోని కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

టెండర్లు పిలిచి రెండు నెలలు గడించిదని, హడావుడిగా సెలవురోజు ఓపెన్ చేయడం స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో పరిధిలోని వార్డులలో డ్రెయినేజీలు, రోడ్ల నిర్మాణం, ఎంపవర్‌మెంట్ సెంటర్ల నిలిచిపోయిన పనులకు డీఎంఎఫ్ నిధులు రూ.5కోట్లకు టెండర్లు పిలువగా 40 మంది కాంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేశారు. కానీ సంబంధిత అధికారులు నిబంధనలు నిబంధనలు పాటించడం లేదని బంధువులకే టెండర్లు అప్పగిస్తున్నారని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ సుజాతను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించ లేదు.

## సమస్యలపై పోరాటాలు చేస్తాం..



అభివాదం చేస్తున్న ఉద్యోగ జేఏసీ నాయకులు

పాల్వంచ: తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్స్ ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని టీఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక సుగుణ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ... సమస్యలపై రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో దశల వారీ ఆందోళనలపై ఏకాభిప్రాయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నెల 30వ తేదీ వరకు నిరవధికంగా జిల్లా కేంద్రాల్లో సదస్సులు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించడం, మే 4న రాష్ట్ర స్థాయి ఉద్యోగ సదస్సు, 15న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు, జూన్ 9న రాష్ట్ర స్థాయి మహాధర్నా కార్యక్రమాలు చేపడతున్నామన్నారు. పీఆర్‌సీ అనుమతి రాలేదని, పదోన్నతులు, పలు డిపార్ట్‌మెంట్‌లలో జీఓలను పునఃసమీక్షించాల్సి ఉందన్నారు. సమస్యల సాధనలో ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి.రాజు, అమరనేని రామారావు, కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, బి.రవి, రాజశేఖర్, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

## 15న పాషా స్మారక స్థూపావిష్కరణ

ఇల్లెందురూరల్: బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో ఈ నెల 15న నిర్వహించనున్న న్యూడెమోక్రసీ అనుబంధ టైల్స్ వర్కర్స్ యూనియన్ నేత ముక్తార్ పాషా స్మారక స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని చల్లసముద్రం, ఒడ్డుగూడెం గ్రామపంచాయతీల పరిధిలోని పెంకు పరిశ్రమలలో శనివారం ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ.. పాషా టైల్స్ వర్కర్స్ యూనియన్‌ను స్థాపించడంతోపాటు కార్మికుల హక్కుల కోసం తుద వరకు పోరటాలు నిర్వహించారని గుర్తుచేశారు. నేడు పెంకు పరిశ్రమల కార్మికులు అనుభవిస్తున్న హక్కులన్నీ పాషా ఉద్యమాల ద్వారా సాధించినవేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో సారంగపాణి, రాసుద్దీన్, శివారపు శ్రీధర్, నరాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



చల్లసముద్రం పెంకు పరిశ్రమలో ప్రచారం చేస్తున్న నాయకులు

## జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనవి

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత తొలి ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ దళితుల అభ్యున్నతి, కుల రహిత సమాజం కోసం ఎంతో కృషి చేశారని, ఆయన దేశానికి చేసిన సేవ మరువలేనిదన్నారు. అందుకే ఆయన నేటి తరానికి ఆదర్శవాదిగా మారాడన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పాల్వంచ: బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఇల్లెందు: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..





టేకులపల్లిలో ఏపీఎంకే ఆధ్వర్యంలో.., జూలూరుపాడు: నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

### ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

చుంచుపల్లి: ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర వ్యాప్త నిరసనల్లో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ఆర్టీసీ కొత్తగూడెం డిపో ఎదుట రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులకు రావలసిన టెర్మినల్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంటును రిటైరైన నెలలోపు చెల్లించాలని, 2022 ఏప్రిల్ నుంచి రావలసిన వారికి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2017 పే స్కేలును అమలు చేసి, ఏరియర్స్ వంటివి వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్.రెడ్డి, ఏవీ రెడ్డి, బాణాల రాంబాబు, ఇసనపల్లి శామ్యూల్, జాకబ్, వైఎస్‌రావు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతూ వ్యకి మృతి

పాల్వంచరూరల్: ఓ రైతు పురుగుమందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. దంతలబోరు ఎస్సీ కాలనీకి చెందిన వ్యవసాయం, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కాటురి సుందరం (55) వానాకాలంలో రెండు ఎకరాల వరిపంట సాగుచేశాడు. అప్పు చేసి పెట్టుబడి పెట్టాడు. ఆశించిన దిగుబడి రాక మనస్థాపం చెంది ఇంట్లో గొడవ పడి ఈనెల 2న పురుగుమందు తాగాడు. కొత్తగూడెం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.

### చేపల పెంపకం యూనిట్ పరిశీలన

సుజాతనగర్: కొర్రమేను చేపల పెంపకం రైతులకు లాభదాయకంగా ఉంటుందని నీతి ఆయోగ్ డైరెక్టర్ డాక్టర్ దేవీ ప్రసాద్ అన్నారు. సుజాతనగర్‌లో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఓ రైతుకు చెందిన కొర్రమేను చేపల పెంపకం యూనిట్‌ను నీతి ఆయోగ్ బృందం సభ్యులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చేపలకు ఇస్తున్న ఫీడింగ్, విక్రయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. చేపల పెంపకం రైతులకు లాభదాయకంగా ఉంటుందని, చేపల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి విద్యాచందన, ఎంపీఓ శ్రీనివాస్, ఈసీ రాజు, ఏపీఓ చందర్ పాల్గొన్నారు.

### నిర్మాణ కార్మికులను ఆర్టిజన్లుగా తీసుకోవాలి

పాల్వంచ: కేటీపీఎస్ 6వ దశ నిర్మాణ కార్మికులను ఆర్టిజన్లుగా తీసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో 6వ దశ నిర్మాణ కార్మికుల నిరసన దీక్షలకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్, పూసల విశ్వనాథం, నాయుడు, మల్లెల రవిచంద్ర, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, చందు నాయక్, సమ్మయ్య గౌడ్, దుర్గాప్రసాద్, కంచర్ల రామారావు, విజయ్, సురేష్, గురువయ్య, ఉదయ్, శివ, వెంకటనారాయణ, రంగయ్య, శ్రీను, కోదండరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై పోరాటం తప్పదు

ఇల్లెందు: ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం తప్పదని సీపీఐ జిల్లా నాయకుడు కె.సారయ్య అన్నారు. శనివారం పట్టణంలోని 10, 11 వార్డుల మహాసభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ప్రజా సమస్యలను పరిష్కరించటంలో విఫలమైందన్నారు. ఆరుగ్యారంటీలు ప్రకటించి అమలు చేయకపోవటంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంగర వెంకటేశ్వర్లు, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, బాస శ్రీనివాస్, కుమ్మరి రవీందర్, రాజారామ్, సుందర్, విజయ్,వళీ పాల్గొన్నారు.

### మోటార్ సైకిల్ చోరీ

పాల్వంచ: పట్టణంలో మోటార్ సైకిల్ చోరీకి గురయింది. స్థానికుల కథనం.. కాంట్రాక్టర్స్ కాలనీలో రమేష్ రాథోడ్ తన బైక్‌కు ఇంటి ఎదుట పార్కింగ్ చేశాడు. శనివారం రాత్రి ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి మోటార్‌సైకిల్‌ను ఎత్తుకెళ్లాడు. గమనించిన రాథోడ్ వెంటనే సీసీ కెమెరాను పరిశీలించగా ఓ దొంగ బైక్‌ను తీసుకెళ్తున్న దృశ్యాలు కనిపించాయి.

## భద్రాచలం తరువాత సర్వారమే..

సుజాతనగర్: భద్రాచలంలో సీతారాముల కల్యాణం తరువాత ఆ స్థాయిలో సర్వారం గ్రామంలోని శ్రీ సీతారామ దేవాలయంలో కల్యాణం నిర్వహించడం వెనుక ఓ చరిత్ర ఉంది. సీతారామ, లక్ష్మణులు 14 సంవత్సరాల వనవాసం అనంతరం పట్టాభిషేకం నిమిత్తం అయోధ్యకు వెళ్లే క్రమంలో.. ప్రస్తుతం ఇక్కడ ఉన్న శ్రీ సీతారామ ఆలయం ప్రాంతంలో బస చేసినట్లు చరిత్రకారులు చెబుతుంటారు. ఈ క్రమంలో వనవాసంలో వారు అనుభవించిన కష్టాలన్నీ ఇక్కడ బస చేసిన ప్రదేశంలో మరిచిపోయారని, అందువల్ల ఈ ప్రాంతం సర్వం రామనామంతో నిండిపోవాలని వారు ఆజ్ఞాపించడంతో కాలక్రమేణా ఈ గ్రామం సర్వారంగా మారిందని చరిత్ర చెబుతోంది.

గ్రామానికి పెద్ద పండుగ... సీతారామ లక్ష్మణులు ఈ ప్రాంతంలో బస చేశారనే చరిత్ర ఉండటంతో అంతే స్థాయిలో ఎప్పటి నుంచో ఇక్కడ సీతారాముల కల్యాణ క్రతువును అంగరంగవైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. రెండురోజుల పూజా కార్యక్రమాల్లో భాగంగా కల్యాణం, పట్టాభిషేకం కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడినవారు, ఈ ఊరి అల్లుళ్లు, బంధువులు కుటుంబ సమేతంగా కల్యాణ మహోత్సవానికి హాజరవుతారు.



వేడుకలకు ముస్తాబైన రామాలయం

## దర్గాలో నవమి వేడుకలు షురూ..



పూజ చేస్తున్న దమ్మక్క వారసులు

ఇల్లెందురూరల్: మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన సత్యనారాయణపురం గ్రామ శివారులోని హజరత్ నాగుల్‌మీరా దర్గాహ్ మౌలా చాన్ చిల్లాలో శ్రీసీతారాముల కల్యాణ వేడుక ముందుస్తు కార్యక్రమాలు శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. సీతారాముల ఉత్సవ విగ్రహాలకు మాలిక్ లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ వేడుక కోసం గ్రామానికి చెందిన పోకల దమ్మక్క వారసులు స్వయంగా పండించిన ధాన్యాన్ని సేకరించి గోటి తలంబ్రాలను, సంప్రదాయ పిండివంటలను సిద్ధం చేశారు. సంప్రదాయ నృత్యాలు చేస్తూ గ్రామంలోని ఆదివాసీలు సంబురాలు జరుపుకున్నారు. ముత్యాల తలంబ్రాలతోపాటు గోటితలంబ్రాలు, పిండివంటలతో సత్యనారాయణపురం నుంచి దర్గా వరకు ఊరేగింపు నిర్వహించారు.

## చైర్మన్ పదవి ఎస్టీలకు కేటాయించండి..

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఎస్టీ లంబాడీ సామాజిక వర్గానికి కేటాయించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ కార్యకర్తల సమావేశంలో రాజేష్‌నాయక్ మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎస్టీ లంబాడీ సామాజిక వర్గం అత్యధిక జనాభా, ఓటర్లు కలిగి ఉన్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మిత్రపక్ష అభ్యర్థిని గెలిపించింది లంబాడీలు కాదా అని ప్రశ్నించారు. జిల్లాలో ఐదె అసెంబ్లీ నియోజకవర్గాలలో 1 జనరల్, 4 ఎస్టీ రిజర్వేషన్లు ఉన్నాయని, నాలుగింటిలో కూడా మా సోదరులైన కోయ సామాజిక వర్గానికి చెందిన వారే ప్రతినిధ్యం వహిస్తున్నారన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పదవులు చర్ల, భద్రాచలం, బూర్గంపాడు, దమ్మపేట సైతం కోయ సామాజిక వర్గానికి కేటాయించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మా మధ్య చిచ్చుపెట్టి లంబాడీలు, కోయలు గొడవలు పడేలా చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో పంతుల్యా నాయక్, బర్మావత్ హర్యానాయక్, బానోతు గోబ్రియానాయక్, గుగులోతు బాలు, కుశాల్‌నాయక్, బానోతు వీరన్న నాయక్, కోర్రా చందు నాయక్, గుగులోతు శ్రీనునాయక్, కేలోతు గేస్లా, హతీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేష్‌నాయక్

## వీకే, సత్తుపల్లి ఓసీలు సింగరేణికే కేటాయించాలి

సింగరేణి(కొత్తగూడెం): వీకే–7 ఓసీ, సత్తుపల్లి ఓసీ–3 బ్లాకులు సింగరేణికే కేటాయించాలని, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే –5 ఇంక్‌లైన్ గనిలో ఏర్పాటు చేసిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తబ్లాకులు వస్తేనే సంస్థ మనుగడ సాగుతుందన్నారు. సత్తుపల్లి ఓసీకి టెండర్ ప్రక్రియలో అవంతిక అనే ప్రైవేట్ కంపెనీకి ఓబీని పోయటానికి స్థలం లేదని, చుట్టూ సింగరేణి స్థలం మాత్రమే ఉందని, ఆ స్థలాన్ని కాజేయటానికి ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలిసిందన్నారు. అదే విధంగా కోయగూడెం ఓసీ త్రీ బ్లాకు 1/70 యాక్ట్‌లో ఉందని, దీనికి ట్రైబల్ సొసైటీలు కానీ ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణికి మాత్రమే అవకాశం ఉందని, దీనిపై కోర్టులో కేసు ఉందన్నారు. చట్ట ప్రకారం ఆ బ్లాకు సింగరేణికే వచ్చేట్టుగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకోవాలన్నారు. వీకే–7 ఓసీ, పూసపల్లి ఓసీలో బొగ్గు వెలికితీత పనులు సింగరేణి పర్మనెంట్ కార్మికులతో చేయించాలన్నారు. విజయగిరి శ్రీనివాస్, కొత్తపల్లి రమేష్‌బాబు, నాజర్, పీవీ లక్ష్మీనారాయణ, బి.మధు, బాలాజీ, హరీష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నర్సింహారావు